క్లుప్తంగా

అందుబాటులో విద్యా కానుక కిట్లు



కిట్లను పరిశీలిస్తున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని 97 పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బుధవారం 5, 250 విద్యా కానుక కిట్లు బుధవారం చేరాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు సైజుల వారీగా షూస్ వచ్చాయని ఎంఈఓ–2 సూరయ్యరెడ్డి తెలిపారు. ఇప్పటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు వచ్చాయని, షూస్‌ను కూడా త్వరలోనే ఆయా పాఠశాలలకు పంపిణీ చేస్తామన్నారు.

విద్యార్థుల శ్రమదానం



బస్సు బస్‌షెల్టర్‌ను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

గూడెంకొత్తవీధి: మండలంలోని వంచుల పంచాయతీ కొత్తపాలెంలో విద్యార్థులు శ్రమదానంతో బస్సు షెల్టర్‌ను శుభ్రం చేశారు. కొత్తపాలెంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పశువులు కొత్తపాలెం బస్సు షెల్టర్‌లో ఉన్నాయి. దీంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీనివల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన విద్యార్థులు వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు ముర్ల హేమంత్ రెడ్డి, కిరణ్, మామిడి కృష్ణమనోహర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

నిబంధనలు పాటించాలి



వారపు సంత ఆశీల వేలంపాటను నిర్వహిస్తున్న అధికారులు

జి.మాడుగుల: మండలంలో బొయితిలి పంచాయతీ మద్దిగరువు గ్రామంలో వారపుసంత ఆశీల వసూళ్ల వేలంపాటను సచివాయంలో బుధవారం సర్పంచ్ మాలన్న ఆధ్వర్యంలో ఈవోపీఆర్డీ కె.డేవిడ్, ఏవో వీరభద్రరావు, పంచాయతీ కార్యదర్శి రవి, నాయుడు నిర్వహించారు.వారపు సంత ఆశీల వేలంపాట రూ.81,000లకు సీహెచ్.గణపతి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా అధికారులు మాట్లాడుతూ పంచాయతీ నిబంధనలు పాటించాలని, సంతో పారిశుధ్యం పక్కాగా అమలయ్యేలా చూడాలని సూచించారు. కిల్లంకోట పీఎస్ టి.రత్నం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో మృతికి సంతాపం



సాల్మన్‌రాజ్(ఫైల్)

గూడెంకొత్తవీధి: అనారోగ్యంతో గూడెంకొత్తవీధి మండలం దేవరాపల్లి పంచాయతీ వీఆర్వో చల్లంగి సాల్మన్‌రాజ్ బుధవారం మృతి చెందారు. వంచుల పంచాయతీ సిరిబాల గ్రామానికి చెందిన ఈయన ప్రస్తుతం దేవరాపల్లి వీఆర్వోగా పనిచేస్తున్నారు. రెండు రోజుల కిందట అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్టు కుటుంబీకులు తెలిపారు. ఈయన స్వగ్రామం సిరిబాలలో బుధవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. సాల్మన్‌రాజ్ మృతికి రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు సంతాపం తెలిపారు.

ఎమ్మెల్యేకు సత్కారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం: స్థానిక ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా బుధవారం నియోజకవర్గానికి వచ్చిన మిరియాల శిరీషాదేవికి టీడీపీ శ్రేణులు స్వాగతం పలికాయి. సీతపల్లి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం



రాజవొమ్మంగిలోని అవగాహన ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు



పెదబయలు ప్రధాన కూడలిలో విద్యార్థుల మానవహారం



కొయ్యూరులో విద్యార్థుల మానవహారం



అనంతగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు



సీలేరులో ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు



ముంచంగిపుట్టులోని ర్యాలీలో పోలీసులు, అధికారులు, విద్యార్థులు

అనంతగిరి: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా వాడవాడలా ర్యాలీలు నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్‌ఐలు, తహసీల్దార్ ఇతర శాఖలకు చెందిన అధికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనమవుతాయన్నారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.గంజాయి సాగు, రవాణా, సారా తయారీ, అమ్మకాలు చట్టరీత్యా నేరమన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలన్నారు. గంజాయి వద్దు.. భవిష్యత్తే ముద్దు అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీలు చేపట్టారు. గిరిజన యువత బాగా చదువుకొని లక్ష్యాన్ని సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతగిరి మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ కరక రాము, ఏఎస్‌ఐ రాజం నాయుడు, డొంబు, తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ రవీంద్ర, తహసీల్దార్, రఫీజాన్, మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసు బాబు, సీడీపీవో వరహాలమ్మ, ఏపీఎం దేవమంగ, ఏఎస్‌ఐ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మోతుగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

పెదబయలు: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ పులి మనోజ్‌కుమార్, సీఆర్పీఎఫ్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన కార్యక్రమంలో సీఐ రమేష్, ఏపీఎస్పీ ఆర్‌ఐ రమణ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమంలో సీఐ అప్పలనాయుడు, ఎస్‌ఐ అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.



మారేడుమిల్లిలోని ర్యాలీలో మాట్లాడుతున్న సీఐ భీమరాజు

కొయ్యూరు: మండలంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో సీఐ వెంకటరమణ, ఎస్‌ఐలు రామకృష్ణ, లోకేష్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ రామకృష్ణ, సీఆర్పీఎఫ్ ఎస్‌ఐ పాండే తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ బి.రామకృష్ణ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణ , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీఆర్ పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు తదితరులు

కూనవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాసరావు, ఏఎస్‌ఐ సత్యనారాయణ, రైటర్ రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐ వెంకయ్య, స్టేషన్ సిబ్బంది, హెచ్ఎం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

వీఆర్ పురం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ కె.నాగరాజు, ఏఎస్‌ఐ రాధాకృష్ణ, ప్రభుత్వ పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ గోపాలరావు, ఏపీఎస్పీ ఆర్ఎస్‌ఐ సుమేష్‌కుమార్, హెచ్‌సీ రవిచంద్రరాజు, సన్నీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో జరిగిన కార్యక్రమంలో సీఐ ఆర్.భీమరాజు, ఎస్‌ఐ రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు



గంగవరంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ



కొయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ, ఎస్‌ఐ విద్యార్థులు



జీకే వీధిలో ర్యాలీలో పాల్గొన్న సీఐ అప్పలనాయుడు, ఎస్‌ఐ అప్పలసూరి



జి.మాడుగులలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ రమేష్, పోలీసులు, విద్యార్థులు

పాడేరు ఎమ్మెల్యే పరామర్శ

జి.మాడుగుల: మండలంలో గెమ్మెలి పంచాయతీ మద్దులబంధ గ్రామంలో ఇటీవల హఠార్మణం చెందిన గ్రామ పెద్ద సాగిన సన్యాసి పడాల్ కుటుంబాన్ని బుధవారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు పరామర్శించారు. మద్దులమంద గ్రామానికి చెందిన సన్యాసి పడాల్ మృతి చెందిన విషయాన్ని వైఎస్సార్‌సీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యురాలు సాగిన నర్సమ్మకి సానుభూతిని తెలియజేసి ఓదార్చి, ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, న్యాయవాది తమర్బ ప్రసాద్‌నాయుడు, నాయకులు చిట్టిబాబు, పండన్న, బాలయ్య పడాల్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

వేతనాలు పెంచాలని డిమాండ్



మాట్లాడుతున్న సీఐటీయూ నేత వెంకట్

చింతూరు: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్ల శ్రమను గుర్తించి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం చింతూరులో జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ వర్కర్లు శ్రమతో విద్యార్థులకు మంచి ఆహారం అందిస్తున్నారన్నారు. వారికి వేతనాలు పెంచడంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

వై.రామవరం: సీజనల్ వ్యాధులపట్ల అప్రమతంగా ఉండాలని మండల వాసులకు ఎంపీడీవో కె.బాపన్నదొర సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతు తమ తమ గ్రామాల్లోగాని, పరిసర గ్రామాల్లోగాని, ఏవిధమైన వ్యాధులు ప్రబలిలా, శానిటేషన్ సక్రమంగా లేకపోయినా, తాగునీటి సమస్యలు ఉన్నా తక్షణమే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎంపీడీవో కె.బాపన్నదొర 9441153621, ఆర్‌డబ్ల్యూస్ ఏఈఈ 6301293182, ఈఓపీఆర్‌డీ డి.శివ కుమార్ 9849848138, హెల్ప్‌డెస్క్ 08863224040 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. వెంటనే నివారణ చర్యలు తీసుకుని, వ్యాధులను అరికట్ట వచ్చు నన్నారు.



ఎంపీడీవో బాపన్నదొర

నేడు మండల సమావేశం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. ఎంపీపీ కడబాల ఆనందరావు అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అలాగే మండలంలోని ప్రజాప్రతినిధు లంతా ఈ సమావేశానికి రావాలని ఎంపీడీవో బాపన్నదొర కోరారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వై.రామవరం: విధులకు సక్రమంగా హాజరుకాకపోతే చర్యలు తప్పవని గ్రామ సచివాలయాల సిబ్బందికి ఎంపీడీవో కె.బాపన్నదొర హెచ్చరించారు. మండలంలోని యర్రంరెడ్డిపాలెం, కోట. కె యర్రగొండ, దాలిపాడు, చవిటిదిబ్బలు, పనసలపాలెం, చామగడ్డ సచివాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు.సిబ్బంది హాజరును పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ సచివాలయంలోను సిబ్బందితో సమావేశం నిర్వహించి, శానిటేషన్, తాగునీరు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రైతులకు విత్తనాలు పంపిణీ, పింఛన్లు పంపిణీ తదితర అంశాలపై అవగాహన కల్పించి, నిర్వహించాల్సిన కర్తవ్యాలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సచివాలయ సిబ్బంది అంతా పారదర్శకతతో ప్రజలకు సేవలు అందిం చాలన్నారు. కోట, యర్రంరెడ్డిపలెం సచివాలయాల్లో కొంతమంది సిబ్బంది విధులకు హాజరవ్వలేదన్నారు. ఇటువంటి సమస్య మళ్లీ పునరావృత్తం కాకుండా చూసుకోమన్నారు. ఇకపై సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాకపోతే షోకాజు నోటీసులు జారీ చేస్తామని సచివాలయాల సిబ్బందిని ఎంపీడీవో బాపనన్నదొర హెచ్చరించారు.



సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో 73 శాతం ఉత్తీర్ణత

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో 72 మంది పరీక్షకు హాజరు కాగా 51 మంది ఉత్తీర్ణులైనట్టు 73శాతం నమోదైనట్టు ప్రిన్సిపాల్ సలోమి తెలిపారు. స్థానిక టెన్‌ప్లస్ ఉమన్స్ కాలేజిలో నలుగురు పరీక్ష రాయగా ఇద్దరు పాస్ అయ్యారని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శాంతి తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 109 మంది పరీక్ష వ్రాయగా 44 మంది పరీక్ష పాస్ అయినట్టు ప్రిన్సిపాల్ శిరీష చెప్పారు.

సమయపాలన తప్పనిసరి

జి.మాడుగుల: ప్రభుత్వ, గిరిజన ఆశ్రమాల పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో సీహెచ్. బాబూరావుపడాల్, ఏటీడబ్ల్యూవో తిరుపాల్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వారు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ఉన్న స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి హెచ్ఎంలు సమయానికి వస్తున్నారా లేదా? పాఠశాలలో జరగవలసిన కార్యక్రమాలు జరుగుతున్నాయా? లేదా? విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా? తదితర అంశాలపై వారు చర్చించారు. ప్రతి కాంప్లెక్స్ హెచ్ఎం నెలకు 15 సందర్శించి చేసి నివేదిక ఇవ్వాలని మండల విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించాలని వారు తెలిపారు. హెచ్ఎంలు బాలరాజు, అప్పలకొండ, రవిబాబు, హెచ్ఎంలు, సీఆర్ఎంటీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో తిరుపాల్, పక్కన ఎంఈవో బాబూరావు పడాల్

ఖాతాదారులకు మెరుగైన సేవలు

గంగవరం: ఎస్‌బీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గంగవరం ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ జగదీష్‌కుమార్ ఖాతాదారులకు కోరారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. ఈ సేవా కేంద్రం ద్వారా నగదు ఉపసంహరణ, డిపాజిట్‌లు, ఆర్డీ, చిన్నమొతంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల్ వంటి పలు బ్యాంకింగ్ సేవలను నేరుగా పొందవచ్చన్నారు. విద్యార్థులకు నూతన ఖాతాలను తెరవడానికి సేవా కేంద్రంలో సంప్రదించవచ్చని సూచించారు. ఆయనతో క్యాషియర్ లక్ష్మణ్‌మూర్తి, సిబ్బంది భారతి, ఉషా తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న బీఎం జగదీష్‌కుమార్

తూనికలు, కొలతల్లో తేడాలొస్తే కఠిన చర్యలు

వీఆర్ పురం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం రేషన్ డీలర్లతో తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేషన్‌బియ్యం సరఫరాకు సంబంధించి తూనికలు, కొలతల్లో తేడాలోస్తున్నట్టు ఫిర్యాధులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిడ్డేమీల్స్ బియ్యం సరఫరాపై ఆరా తీశారు. ఎంఈవో లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రామయ్య, ఆర్‌ఐ రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



ఎటపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈవో రాజులు, ఉపాధ్యాయులు



కొయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



పిడతమామిడిలో విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్న సర్పంచ్ మరిడమ్మ

ఎటపాక: బడిఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని ఎంఈవో సరియం రాజులు కోరారు. నెల్లిపాకలో నేను బడికి పోతా కార్యక్రమంలో బుదవారం భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజులు మాట్లాడుతూ గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడిలో చేరిన విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌లు అందజేస్తామన్నారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను చదువుకునేలా బాధ్యత వహించాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిడతమామిడి సర్పంచ్ నేషం మరిడమ్మ అన్నారు. పిడతమామిడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆయన బుధవారం యూనిఫాంలను పంపిణీ చేశారు. హెచ్ఎం గురవయ్య, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాథమిక పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ జరిగింది.

కొయ్యూరు: మండలంలోని బాలారంలో ఎంఈవో ఎల్.రాంబాబు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని కోరారు.

ముంచంగిపుట్టు: మండలంలోని వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలోని ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి విద్యార్థులక పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో విద్యార్థికి పుస్తకాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి తదితరులు

నేడు మరిడిమాంబ అమ్మవారి పండగ

కె.కోటపాడు : గుల్లేపల్లి గ్రామస్తుల ఆరాధ్య దేవత మరిడిమాంబ అమ్మవారి పెద్ద పండగను గురువారం నిర్వహించనున్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి అమ్మవారి పెద్ద పండగ నిర్వహించడం ఆనవాయితీ. పండగ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గ్రామంలో గల ప్రధాన వీధులను విద్యుద్దీపాలతో అలంకరించారు. రాత్రికి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ బండారు దేముళ్లు, ఎంపీటీసీ కొరెడ్డి దేముడుబాబు తెలిపారు. అమ్మవారికి వేడుకకు స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్టు చెప్పారు.

భూసార పరీక్షలకు అనుగుణంగా పంటల సాగు

- శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్

మునగపాక : రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని వాడ్రాపల్లిలో బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో బుధవారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేసుకోవడం ద్వారా పెట్టుబడులు తగ్గించే విధానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల వినియోగం అలాగే ఎరువుల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాడ్రాపల్లిలో చౌడు భూములున్నట్లు గుర్తించామన్నారు. ఫౌండేషన్ ద్వారా ఉచితంగా భూసార పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయికి ప్రత్యేక పూజలు

పాయకరావుపేట : బృందావనం నందు గల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం నిర్మాణం 26 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 3 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవ కార్యక్రమాల్లో కాకడ హారతి, పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజలు, కలశాలతో స్వామిని తిరువీదుల్లో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి హాజరై సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.